

## మెట్రో ఎండీగా ఎన్వీఎస్ రెడ్డి

# కొనసాగింపు

పదవీ కాలం మరో ఏడాది

పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

రిటైర్డ్ అధికారులను

ఇటీవల తొలగించిన సర్కార్

కీలక బాధ్యతల్లో ఉన్నోళ్లను

కొనసాగిస్తూ మళ్లీ ఉత్తర్వులు

05


# మెట్రో ఎండీగా ఎన్వీఎస్ రెడ్డి కొనసాగింపు

- పదవీ కాలం మరో ఏడాది పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- రిటైర్డ్ అధికారులను ఇటీవల తొలగించిన సర్కార్
- కీలక బాధ్యతల్లో ఉన్నోళ్లను కొనసాగిస్తూ మళ్లీ ఉత్తర్వులు

**హైదరాబాద్, వెలుగు:** హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎన్వీఎస్ రెడ్డిని కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఆయన పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు పొడిగించింది. ఇది ఈ నెల 1 నుంచే అమల్లోకి వస్తుందని, గత ఉత్తర్వుల్లోని షరతులకు లోబడి ఉంటుందని తెలిపింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హెచ్ఎంఆర్ఎల్‌తో పాటు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) మేనేజింగ్ డైరెక్టర్‌గానూ ఏడాది పాటు ఎన్వీఎస్ రెడ్డి కొనసాగుతారని అందులో పేర్కొన్నారు. "మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్టు టేకాఫ్ దశలో ఉంది. ఈ ప్రాజెక్టుతో పాటు ఎయిర్‌పోర్ట్ మెట్రో ప్రతిపాదనలు, డాక్యుమెంటేషన్‌లో ఎన్వీఎస్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల అమలుకు ఎన్వీఎస్ రెడ్డి సేవలు అవసరం. అందుకే ఆయన పదవీ కాలాన్ని పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు.

**వాళ్లంతా మళ్లీ వెనక్కి..**

వివిధ శాఖల్లో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, కన్సల్టెంట్ పద్ధతిలో పని చేస్తున్న రిటైర్డ్ అధికారులను తొలగించాలని గత నెలలో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దానికి అనుగుణంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలో 177 మంది రిటైర్డ్ ఆఫీసర్లను తొలగించారు. అయితే హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి మరో ఏడాది పదవీకాలం పొడిగించారు. ఇలాగే ఇతర శాఖల్లోనూ కీలక



బాధ్యతల్లో ఉన్న మరికొందరు రిటైర్డ్ అధికారులను తిరిగి కొనసాగిస్తున్నట్టు తెలిసింది. ఈ మేరకు ఆయా అధికారులకు సంబంధించి సెపరేట్‌గా ఉత్తర్వులు ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల్లో కలిపి దాదాపు 1,100 మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వంలో పని చేస్తున్నట్టు గుర్తించారు. ఇందులో హెచ్‌వోడీలుగా ఉన్నోళ్లను, ఇతర కీలక బాధ్యతల్లో ఉన్న మరికొందరిని తిరిగి నియమిస్తున్నారు. ఇందుకోసం ఎవరి స్థాయిలో వారు పైరవీలు చేసుకుంటున్నట్టు తెలిసింది.